ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేది: 05.08.2026 సమయం: 07.05 గంటలు

ముఖ్యాంశాలు

1. ఇథనాల్ వ్యవసాయ రంగానికి ఒక గొప్ప అవకాశమని వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ అన్నారు.
2. ఆయుష్మాన్ భారత్ - ప్రధాన్ మంత్రి జన్ ఆరోగ్య యోజన - ప్రజలపై వైద్య ఖర్చుల భారాన్ని తగ్గించడంలో గణనీయంగా దోహదపడిందని కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ సహాయ మంత్రి ప్రతాప్ రావు జాదవ్ తెలిపారు.
3. 13వ బ్రిక్స్ విద్యా మంత్రుల సమావేశం, 3వ బ్రిక్స్ సీనియర్ అధికారుల సమావేశం ఒడిశాలోని భువనేశ్వర్‌లో ఈరోజు నుండి ఈ నెల 7వ తేదీ వరకు జరగనున్నాయి.
4. అస్సాం, మేఘాలయలో ఈరోజు భారీ నుండి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున భారత వాతావరణ శాఖ రెడ్ అలర్ట్ జారీ చేసింది.

-------------------------

**SHIVRAJ- ETHANOL**

ఇథనాల్ వ్యవసాయ రంగానికి ఒక గొప్ప అవకాశమని, ఈ విధానం వల్ల రైతులకు ఉపయోగకరంగా ఉండి, పంటకు సరైన ధర నేరుగా రైతుకు చేరుతుందని వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ అన్నారు. న్యూఢిల్లీలో ఆల్ ఇండియా కిసాన్ కోఆర్డినేషన్ కమిటీ ప్రతినిధి బృందంతో జరిగిన సమావేశంలో మాట్లాడుతూ చౌహాన్.... ఇథనాల్ వ్యవసాయ రంగాన్ని బలోపేతం చేయడమే కాకుండా రైతులకు ఆర్థికంగదా లాభదాయకంగా ఉంటుందని అన్నారు. ఈ సమావేశంలో రైతు నాయకులు ఇథనాల్‌కు మద్దతు తెలిపారు.

**NSD**

------------------------

**RS - SITHARAMAN**

రైతుల ఆదాయాన్ని పెంచడానికి, వ్యవసాయ స్థిరత్వాన్ని నిర్ధారించడానికి ప్రభుత్వం అనేక చర్యలు తీసుకుందని ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ తెలిపారు. రాజ్యసభలో అనుబంధ ప్రశ్నలకు సమాధానమిస్తూ మంత్రి... కనిష్ట మద్దతు ధర విధానం కింద చెరకు, తృణధాన్యాలు, పప్పుధాన్యాలు, నూనెగింజలు, ఇతర వైవిధ్యభరితమైన వ్యవసాయ ఉత్పత్తులను ప్రోత్సహించడంపై ప్రత్యేక దృష్టి పెట్టామని తెలిపారు. రైతులు వైవిధ్యమైన పంటల వైపు మళ్లేలా ప్రోత్సహిస్తూ, పప్పుధాన్యాలు, నూనెగింజలపై ప్రత్యేక శ్రద్ధ పెట్టామని చెప్పారు. సాంప్రదాయ వ్యవసాయంతో పాటు పాడి, చెరకు, మొక్కజొన్న ఉత్పత్తి వంటి రంగాలకు కూడా ఆదాయ వనరులు విస్తరించాయని, తద్వారా గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలపడిందని మంత్రి తెలిపారు. ప్రత్యక్ష ప్రయోజన బదిలీ పథకం ద్వారా రైతుల అవసరాలను తీర్చడానికి ఆరు వేల రూపాయల ఆర్థిక సహాయం అందించినట్లు ఆమె వెల్లడించారు. కిసాన్ క్రెడిట్ కార్డ్ సదుపాయాన్ని పశుసంవర్ధక, మత్స్య రంగాలకు కూడా విస్తరించినట్లు సీతారామన్ తెలిపారు. దీనివల్ల చేపల పెంపకం, పశువుల పెంపకం, కోళ్ల పెంపకం వంటి కార్యకలాపాలలో నిమగ్నమైన రైతులు రాయితీ రుణాలు, ఆర్థిక సహాయం పొందేందుకు వీలు కల్గిందని చెప్పారు.

**NSD**

------------------------

**RS- AB-PMJAY**

ఆయుష్మాన్ భారత్ : ప్రధాన్ మంత్రి జన్ ఆరోగ్య యోజన - ప్రజలపై వైద్య ఖర్చుల భారాన్ని తగ్గించడంలో గణనీయంగా దోహదపడిందని కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ సహాయ మంత్రి ప్రతాప్ రావు జాదవ్ తెలిపారు. రాజ్యసభలో ఒక ప్రశ్నకు ఇచ్చిన లిఖితపూర్వక సమాధానంలో ఆయన ఈ ఏడాది జూన్ నాటికి దేశవ్యాప్తంగా 37 వేలకు పైగా ప్రభుత్వ, ప్రైవేట్ ఆసుపత్రుల ద్వారా 1.92 లక్షల కోట్ల విలువైన మొత్తం 12 కోట్ల 69 లక్షల ఆసుపత్రి

అడ్మిషన్లు ఈ పథకం కింద ఆమోదించినట్లు వెల్లడించారు. ఆరోగ్య రంగంలో ప్రభుత్వ పెట్టుబడులు పెరగడం, ఈ పథకం విస్తరణ కారణంగా, ప్రజలు సొంతంగా భరించే ఆరోగ్య సంరక్షణ ఖర్చులు గణనీయంగా తగ్గాయని ఆయన పేర్కొన్నారు. ఈ పథకం ద్వారా 12 కోట్ల ఆర్థికంగా బలహీనమైన కుటుంబాలకు ద్వితీయ, తృతీయ సేవల ఆసుపత్రిలో చేరేందుకు గాను కుటుంబానికి సంవత్సరానికి ఐదు లక్షల రూపాయల ఆరోగ్య బీమా కవరేజ్ లభిస్తుందని అన్నారు.

**NSD**

**------------------------**

## NEET UG COUNSELLING

వైద్య కౌన్సెలింగ్ కమిటీ ఈరోజు నుండి NEET UG కౌన్సెలింగ్ 2026 మొదటి విడత రిజిస్ట్రేషన్‌ను ప్రారంభిస్తుంది. ఈరోజు నుండి ఈనెల 12వ తేదీ వరకు ఫీజు చెల్లించవచ్చు. అభ్యర్థులు ఈ నెల 6 నుండి 13 వరకు తమ ఆప్షన్లను ఎంచుకోవచ్చు. రౌండ్ 1 సీట్ల కేటాయింపు ప్రక్రియ ఈ నెల 13 నుండి 16 వరకు నిర్వహిస్తారు.

**NSD**

**------------------------**

## LS - DRUGS

మాదక ద్రవ్యాల నిరోధక బ్యూరో - 27 దేశాలతో ద్వైపాక్షిక ఒప్పందాలు, 19 దేశాలతో అవగాహన ఒప్పందాల ద్వారా మాదకద్రవ్యాల నియంత్రణలో అంతర్జాతీయ సహకారాన్ని బలోపేతం చేసింది. లోక్‌సభలో ఒక ప్రశ్నకు సమాధానంగా కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి నిత్యానంద రాయ్ లిఖితపూర్వకంగా ఈ విషయం తెలిపారు. అక్రమ మాదకద్రవ్యాల వ్యాపారం, మాదకద్రవ్యాల దుర్వినియోగం పెరుగుతున్న సవాళ్ల దృష్ట్యా, యువతను మాదకద్రవ్యాల ముప్పు నుండి రక్షించడానికి NCB, సంబంధిత రాష్ట్ర, కేంద్రపాలిత ప్రాంతాల

పోలీసుల సమన్వయంతో నిఘా ఆధారిత ఆపరేషన్‌లు, ముందస్తు చర్యలు చేపడుతూనే ఉందని ఆయన చెప్పారు. దేశంలో మాదకద్రవ్యాల అక్రమ రవాణా, దుర్వినియోగాన్ని అణచివేయడానికి కేంద్ర, రాష్ట్ర మాదకద్రవ్యాల చట్ట అమలు సంస్థలు, ఇతర భాగస్వాముల మధ్య మెరుగైన సమన్వయాన్ని సమకూర్చేందుకు 4 అంచెల నార్కో-కోఆర్డినేషన్ సెంటర్ యంత్రాంగం ఏర్పాటు చేసినట్లు రాయ్ తెలిపారు.

**NSD**

------------------------

**BRICS EDUCATION MEETING**

13వ బ్రిక్స్ విద్యా మంత్రుల సమావేశం, 3వ బ్రిక్స్ సీనియర్ అధికారుల సమావేశం ఒడిశాలోని భువనేశ్వర్‌లో ఈరోజు నుండి ఈ నెల 7వ తేదీ వరకు జరగనున్నాయి. బ్రిక్స్ సభ్య దేశాల నుండి విద్యా మంత్రులు, సీనియర్ అధికారులు, ప్రతినిధులను ఈ సమావేశాలు ఏకతాటిపైకి తీసుకువస్తాయని విద్యా మంత్రిత్వ శాఖ తెలిపింది. సమావేశంలో, బాల్య సంరక్షణ, విద్యను, నైపుణ్యాభివృద్ధిని బలోపేతం చేయడం, మెరుగైన సహకారం, పరిశోధనలు, ఆవిష్కరణలు, స్టార్టప్‌లను ప్రోత్సహించడం వంటి ప్రాధాన్యతా రంగాలతో సహా సహకార అంశాలపై చర్చిస్తారు. 13వ బ్రిక్స్ విద్యా మంత్రుల సమావేశంలో కేంద్ర విద్యాశాఖ మంత్రి ప్రహ్లాద్ జోషి పాల్గొంటారు.

**NSD**

------------------------

**PREZ - HANDLOOM AWARDS**

జాతీయ చేనేత దినోత్సవ వేడుకల సందర్భంగా రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఈ శుక్రవారం ప్రతిష్టాత్మకమైన చేనేత అవార్డులను ప్రదానం చేస్తారు. దేశ చేనేత సంప్రదాయాలను పరిరక్షించడానికి, ప్రోత్సహించడానికి, అభివృద్ధి చేయడానికి కృషి చేసినందుకు గాను, 3

సంతో కబీర్ చేనేత అవార్డులు, 19 జాతీయ చేనేత అవార్డులతో కలిపి మొత్తం 22 మంది విజేతలను సత్కరించనున్నట్లు చేనేత మంత్రిత్వ శాఖ వెల్లడించింది. చేనేత రంగంలో శ్రేష్ఠత, నూతన ఆవిష్కరణలను ప్రోత్సహించే ఉద్దేశంతో ఈ చేనేత అవార్డులను అందజేస్తున్నట్లు మంత్రిత్వ శాఖ పేర్కొంది.

**NSD**

**------------------------**

**JAISWAL- POJK**

పాకిస్థాన్ ఆక్రమిత జమ్ము కశ్మీర్ లో జరుగుతున్న స్థానిక ఎన్నికలను భారత్ పూర్తిగా ఒక ప్రహసనంగా అభివర్ణించింది. న్యూఢిల్లీలో మీడియాతో మాట్లాడుతూ, విదేశాంగ మంత్రిత్వ శాఖ ప్రతినిధి రణధీర్ జైస్వాల్, పాకిస్థాన్ బలగాలు జరుపుతున్న ప్రజా నిరసనలు, విచక్షణా రహిత హత్యల నుంచి ఈ డొల్ల ప్రకటనలు వాస్తవాలను దాచలేవని అన్నారు. ఈ ఏడాది జూన్ నుంచి కొనసాగుతున్న అణచివేతలో కనీసం 90 మంది పౌరులు ప్రాణాలు కోల్పోయారని జైస్వాల్ తెలిపారు. ప్రజా అసంతృప్తికి పాకిస్థాన్ యంత్రాంగం - తూటాలు, బ్లాక్‌అవుట్‌లు, భయబ్రాంతులకు గురిచేయడం, అణచివేతతోనే సమాధానం ఇచ్చిందని పేర్కొన్నారు. దీనికి అంతటికి పాకిస్థాన్‌ను బాధ్యులను చేయాలని, మానవ హక్కులపై ఆ దేశం చేస్తున్న కపట ఉపన్యాసాలను ప్రపంచం గుర్తించాలని అన్నారు.

**S/B - JAISHWAL**

**NSD**

**------------------------**

**EVE IMD-WEATHER**

అస్సాం, మేఘాలయలో ఈరోజు భారీ నుండి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున భారత వాతావరణ శాఖ రెడ్ అలర్ట్ జారీ చేసింది. జమ్ము-కశ్మీర్, ఆంధ్రప్రదేశ్, కారైకల్,

కర్ణాటక, జార్ఖండ్, ఒడిశా, అండమాన్ నికోబార్ దీవులలో ఈరోజు ఉరుములు, మెరుపులు, ఈదురు గాలులతో కూడిన వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపింది. రానున్న రెండు రోజుల్లో ఢిల్లీ, హర్యానా, చండీగఢ్, పంజాబ్, హిమాచల్ ప్రదేశ్, ఉత్తరాఖండ్, బీహార్, ఈశాన్య భారతదేశంలోని కొన్ని ప్రాంతాలలో కూడా భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపింది. రానున్న రెండు మూడు రోజుల్లో కేరళ, మాహే, రాజస్థాన్, తమిళనాడు, పుదుచ్చేరి, ఉత్తరప్రదేశ్‌లో కూడా ఇలాంటి వాతావరణ పరిస్థితులు ఉంటాయని ఆ శాఖ పేర్కొంది.

**NSD**

**------------------------**

**SHUKLA MP-I 05.08.2026**

**NEET UG COUNSELLING**

The Medical Counselling Committee (MCC) will begin Round 1 registration for NEET UG Counselling 2026 today. According to the official schedule, Round 1 registration and fee payment will remain open from August 5 to August 12 until 3 pm, while the fee payment facility will be available until 6 pm on August 12. Participating institutes will verify the tentative seat matrix on August 4, ahead of the opening of the registration window. Candidates can fill their choices from August 6 to August 13, with the choice-filling window closing at 11 am on August 13. The choice-locking facility will be available from 4 pm on August 12 until 11 am on August 13. The Round 1 seat allotment process will be conducted from August 13 to August 16, and the result will be declared on August 17. Candidates allotted seats must report to their respective institutes between August 18 and August 22, while participating institutes will verify the data of joined candidates on August 23.

**NET/0552**

**SHUKLA MP-I 05.08.2026**

**JAISWAL - POJK**

India has termed the so called local elections in Pakistan occupied Jammu and Kashmir as complete farce, saying such hollow exercises cannot hide reality. Briefing media in New Delhi, External Affairs Ministry spokesperson Randhir Jaiswal pointed out that the real happening is that of public protests and wanton killings by Pakistani forces. He said that since June this year, at least 90 civilians have lost their lives in the continuing crackdown. He said that the Pakistani establishment has answered public discontent with bullets, black outs, intimidation and repression, and now seeks to manufacture legitimacy through a hollow electoral exercise. He added that Pakistan must be held accountable and the world should see through Pakistan's hypocritical lecturing on human rights.

**BYTE- RANDHIR JAISWAL**

**CB/SUPARNA/AMAN/0425**

**SHUKLA MP-I 05.08.2026**

**BRICS EDUCATION MEETING**

The 13th BRICS Education Ministers' Meeting and the 3rd BRICS Senior Officials' Meeting will be held from today till 7$^{th}$ of this month in Bhubaneswar, Odisha. Education Ministry said that these meetings will bring together education ministers, senior officials and delegates from BRICS member countries. During the meeting, they will deliberate on the topics of collaboration, including the following priority areas such as strengthening early childhood care and education, strengthening skill development and enhanced cooperation and promoting collaborative research, innovation and start-ups. Union Education Minister Prahlad Joshi will participate in the 13th BRICS Education Ministers' Meeting.

**CB/SHIVANG/AMAN/0400**

**SANJIO NP-I 04-08-26**

**SHIVRAJ- ETHANOL**

Agriculture and Farmers Welfare Minister Shivraj Singh today said that Ethanol is a big opportunity for the farming sector, provided its policy is farmer-centric and the correct price of the crop reaches the farmer directly. During a meeting with a delegation of the All India Kisan Coordination Committee held in New Delhi, Mr Chouhan listened all the suggestions of farmer leaders and assured that the Government will take their views on Ethanol seriously. He added that Ethanol will strengthen the country's energy security as well as the farmers' pockets. Mr Chouhan asserted that farmer organisations are not opponents of the government but partners in policy.

During the meeting, the farmer leaders voiced strong support for Ethanol and said that with Ethanol, the produce of the field will not remain limited only to the mandi (market), but will reach petrol pumps and the energy market. The farmers added that it is necessary that proper prices of any crop, whether maize or sugarcane should reach the farmers.

**<<<>>> SHIVANG/SAMARTH/AMAN/2111**

**SANJIO EPP 04/07/2026**

**RS- AB-PMJAY**

Union Minister of State for Health and Family Welfare, Prataprao Jadhav has informed that the Ayushman Bharat - Pradhan Mantri Jan Arogya Yojana (AB-PMJAY) has significantly contributed in reducing out-of-pocket expenditure. In a written reply to a question in the Rajya Sabha, the Minister said that till June this year, a total of 12.69 crore hospital admissions worth 1.92 lakh crore rupees have been authorized under the scheme through a network of over 37 thousand public and private hospitals. Mr Jadhav added that according to the National Health Accounts Estimates 2022-23, out of pocket expenditure as a proportion of total health expenditure declined from 62.6 percent in 2014-15 to 43.4 percent in 2022-23.He said, this substantial reduction indicates that households are incurring a considerably lower share of healthcare costs directly from their own pockets. owing to increased public investment in health and the expansion of the scheme.

AB-PMJAY provides health coverage of five lakh rupees per family per year for secondary and tertiary care hospitalization to 12 crore economically vulnerable families. In March 2024, the scheme was

expanded to include approximately 37 lakh families of Accredited Social Health Activists, Anganwadi Workers, and Anganwadi Helpers. The scheme was further expanded in October 2024 to cover 6 crore senior citizens of age 70 years and above belonging to 4.5 crore families irrespective of their socio-economic status.

**ANAND/2046**

**SANJIO EP-1 04.08.2026**

**PREZ - HANDLOOM AWARDS**

President Droupadi Murmu will present the prestigious Handloom Awards during the National Handloom Day celebrations this Friday.

The Ministry of Textiles said that total of 22 awardees, comprising 3 Sant Kabir Handloom Awardees and 19 National Handloom Awardees, will be honoured for their exceptional contribution towards preserving, promoting and advancing India's rich handloom traditions. It added that the function will be attended by the Union Minister of Textiles, Giriraj Singh, senior dignitaries, representatives of the handloom industry, and others. The Ministry further said that the Handloom Awards are intended to encourage excellence, innovation and sustained commitment in the handloom sector.

**SAMARTH/AMAN/1924**

**RS - SITHARAMAN**

Finance Minister Nirmala Sitharaman has said that the government has taken several significant steps to enhance farmers' income and ensure agricultural sustainability. Replying to supplementaries in the Rajya Sabha today, Ms Sitharaman said, under the Minimum Support Price MSP framework, emphasis has been laid on promoting crops such as sugarcane, cereals, pulses, oilseeds, and other diversified agricultural produce. She said, special focus has been given to pulses and oilseeds, encouraging farmers to shift towards diversified cropping patterns. The Minister said, income sources have also expanded beyond traditional farming to include dairy, sugarcane, and maize production, thereby strengthening the rural economy. She said, the Direct Benefit Transfer scheme has provided financial assistance of six thousand rupees to farmers, helping them meet their essential needs. Ms Sitharaman said, the Kisan Credit Card facility has been extended to sectors such as animal husbandry and fisheries. She said, it has enabled farmers engaged in activities like fish farming, cattle

rearing, and poultry farming to access concessional loans and financial support. The Minister said, these initiatives have a positive impact in regions like the North-East, where allied agricultural activities are growing rapidly. She said, farmers are now able to secure better value for their produce and diversify their income streams. Ms Sitharaman informed that adoption of solar pumps has reduced farmers’ dependence on conventional electricity, lowering costs significantly.

**LS - DRUGS**

The Narcotics Control Bureau (NCB) has strengthened international cooperation in drug control through bilateral agreements with 27 countries and MoUs with 19 countries. Minister of State for Home, Nityanand Rai said this in a written reply to a Question in Lok Sabha today. He said that in view of the increasing challenges of illegal narcotics trade and drug abuse, NCB, in coordination with concerned State and Union Territory Police, continues to undertake intelligence-led operations and preventive measures to protect youth from the menace of drugs. Mr Rai said, a 4-tier Narco-Coordination Centre mechanism has been established for ensuring better coordination between Central and State Drug Law Enforcement Agencies and other stakeholders in the field of controlling drug trafficking and drug abuse in India. The Minister said, NCB has been regularly coordinating with other agencies like Excise, Border Security Force, State Anti-Narcotics Task Force to conduct joint operations to control drug trafficking.

**SANJIO EP-I 04-08-2026**
**EVE IMD-WEATHER**

India Meteorological Department (IMD) has issued a red colour warning for very heavy to extremely heavy rainfall over Assam and Meghalaya for tomorrow. Heavy rainfall is also expected over Delhi, Haryana, Chandigarh, Punjab, Himachal Pradesh, Uttarakhand, Bihar, and parts of North East India during the next two days. Similar weather conditions are expected over Kerala, Mahe, Rajasthan, Tamil Nadu, Puducherry and Uttar Pradesh during the next two to three days.

The Met Department also predicted thunderstorms accompanied by

lightning and gusty winds over Jammu-Kashmir, Andhra Pradesh, Karaikal, Karnataka, Jharkhand, Odisha, and Andaman and Nicobar Islands tomorrow.

Meanwhile parts of Delhi witnessed rainfall today. The IMD predicted a generally cloudy sky with a spell of moderate rain at a few places of the national capital during early morning tomorrow. According to the Weather Agency, the maximum temperature will be around 32 to 34 degrees Celsius in Delhi while the minimum temperature will hover around 23 to 25 degrees Celsius tomorrow.

. **<><>SAMARTH/AMAN/1935**